ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 03.08.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. నీట్ అంశంపై విద్యార్థుల నిరసనల సందర్భంగా జరిగినట్లు చెప్తున్న పోలీసు చర్యతో సహా పలు అంశాలపై ప్రతిపక్ష సభ్యుల గందరగోళం మధ్య రాజ్యసభ మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా పడింది.
2. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మూడు రోజుల పర్యటన నిమిత్తం ఈరోజు ఒడిశా చేరుకుంటారు. కటక్‌లో జగద్గురు కృపాలు విశ్వవిద్యాలయాన్ని రాష్ట్రపతి ప్రారంభిస్తారు.
3. గ్లాస్గో కామన్వెల్త్ గేమ్స్ లో భారత క్రీడాకారుల బృందం అత్యుత్తమ ప్రదర్శన కనబరచడంపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ అభినందనలు తెలిపారు.
4. అరుణాచల్ ప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్, సిక్కిం రాష్ట్రాలలో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంటూ భారత వాతావరణ శాఖ 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేసింది.
5. బీహార్, గుజరాత్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాలకు జరిగిన ఉప ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది.

**LS - RS – ADJOURN**

నీట్ అంశంపై విద్యార్థుల నిరసనల సందర్భంగా జరిగినట్లు చెప్తున్న పోలీసు చర్యతో సహా పలు అంశాలపై ప్రతిపక్ష సభ్యుల గందరగోళం మధ్య రాజ్యసభ మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా పడింది. ఉదయం 11 గంటలకు ఎగువ సభ సమావేశం కాగానే , గ్లాస్గోలో జరిగిన కామన్వెల్త్ గేమ్‌స్ లో అద్భుత ప్రదర్శన కనబరిచిన క్రీడాకారులను చైర్మన్ సి.పి. రాధాకృష్ణన్ అభినందించారు. ఈ కామన్వెల్త్ గేమ్స్ లో భారత్ 39 పతకాలు సాధించి , నాలుగో స్థానంలో

నిలిచిందని పేర్కొన్నారు. ఈ అద్భుతమైన విజయం దేశానికి గర్వాన్ని , గౌరవాన్ని తెచ్చిపెట్టిందని, ఇది భారతీయ క్రీడాకారుల ప్రతిభకు నిదర్శనమని కొనియాడారు.

బైట్ - సి.పి. రాధాకృష్ణన్

ఆ తర్వాత రాధాకృష్ణన్ సభలో జీరో అవర్ ప్రారంభించారు. ఆ సమయంలో ప్రతిపక్ష సభ్యులు తమ డిమాండ్లపై నినాదాలు చేయడం ప్రారంభించారు. గందరగోళం మధ్యనే పలువురు సభ్యులు అత్యవసర ప్రాధాన్యత కలిగిన అంశాలను లేవనెత్తారు. గం దరగోళం కొనసాగడంతో చైర్మన్ సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు.

మరోవైపు, నీట్ నిరసనల వేళ విద్యార్థులపై జరిగినట్లు చెప్తున్న పోలీసు చర్యపై ప్రతిపక్షాల నిరసనల నేపథ్యంలో లోక్‌సభ సైతం మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడింది. ఉదయం 11 గంటలకు లోక్‌సభ కార్యకలాపాలు ప్రారంభం కాగానే , గ్లాస్గోలో జరిగిన 23వ కామన్వెల్త్ గేమ్స్ లో అద్భుతమైన ప్రదర్శన చేసిన క్రీడాకారులను స్పీకర్ ఓం బిర్లా అభినందించారు. ఈ అద్భుతమైన ప్రదర్శన దేశవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది యువతకు, క్రీడాకారులకు స్ఫూర్తినిస్తుందని చెప్పారు.

బైట్ - ఓం బిర్లా, లోక్ సభ స్పీకర్

ఆ తర్వాత , బిర్లా ప్రశ్నోత్తరాల సమయాన్ని ప్రారంభించేందుకు ప్రయత్నించినప్పటికీ , విద్యార్థుల నిరసనలపై పోలీసు చర్యల అంశాన్ని ప్రతిపక్ష సభ్యులు లేవనెత్తారు. కొందరు ప్రతిపక్ష సభ్యులు సభా కార్యకలాపాలకు ఉద్దేశపూర్వకంగా ఆటంకం కలిగించడంపై ఓం బిర్లా ఆందోళన వ్యక్తం చేశారు. సభ్యులందరూ తమ స్థానాల్లోకి వెళ్లి సభ సజావుగా సాగేందుకు సహకరించాలని కోరారు. అయినప్పటికీ గందరగోళం కొనసాగడంతో స్పీకర్ సభను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు.

NSD

**PARLIAMENT-TODAY**

సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య సవరణ బిల్లు , 2026ను లోక్‌సభ ఈరోజు పరిశీలనకు చేపడుతుంది. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య చట్టం , 1956ను మరింత సవరించి , దేశ సర్వోన్నత న్యాయస్థానంలోని న్యాయమూర్తుల సంఖ్యను ప్రధాన న్యాయమూర్తిని మినహాయించి ప్రస్తుతం ఉన్న 33 నుండి 37కి పెంచేందుకు సంబంధించిన బిల్లును కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘువాల్ సభలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. మరోవైపు , MSME సవరణ బిల్లు, 2026ను రాజ్యసభ ఈరోజు పరిశీలించనుంది. MSME 2006 చట్టాన్ని మరింత సవరించే లక్ష్యంతో ఈ బిల్లును పరిశీలనలోకి తీసుకుని , ఆమోదించాలని ఆ శాఖ మంత్రి జితన్ రామ్ మాంఝీ సభను కోరే అవకాశం ఉంది.

NSD

**REV.PRESIDENT ODISHA VISIT**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మూడు రోజుల పర్యటన నిమిత్తం ఈరోజు ఒడిశా చేరుకుంటారు. ఈ పర్యటనలో భాగంగా ఆమె కటక్‌లో జగద్గురు కృపాలు విశ్వవిద్యాలయాన్ని ప్రారంభిస్తారు. అలాగే భువనేశ్వర్, కటక్, గంజాం జిల్లాల్లో జరిగే పలు అధికారిక, విద్యా, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. రేపు రాష్ట్రపతి గంజాం జిల్లాలోని తప్తపానికి చేరుకుని, అక్కడ ఉన్న మా కంధుని దేవి ఆలయం, శివాలయంలో పూజలు నిర్వహిస్తారు. అనంతరం గోలాబందలోని ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ కాలేజీలో రాష్ట్రపతి రాత్రి బస చేస్తారు.

NSD

**PREZ-UZBEKISTAN FM**

ఉజ్బెకిస్తాన్ రిపబ్లిక్ విదేశాంగ మంత్రి సైదోవ్ బఖ్తియార్ ఒదిలోవిచ్ రాష్ట్రపతి భవన్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో సమావేశమయ్యారు. ప్రాచీన వర్తక మార్గాల కాలం నుండి భారత్, ఉజ్బెకిస్తాన్ దేశాల మధ్య చారిత్రక, సాంస్కృతిక, నాగరికత సంబంధాలు ఉన్నాయని సామాజిక మాధ్యమ వేదికగా రాష్ట్రపతి ముర్ము పేర్కొన్నారు. ఈ పర్యటన రెండు దేశాల మధ్య దౌత్య సహకారానికి

సంబంధించిన కొత్త రంగాలను గుర్తించడానికి, వివిధ రంగాలలో పరస్పర ప్రయోజనకరమైన భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి ఒక మంచి అవకాశాన్ని కల్పిస్తుందని ఇరు పక్షాలు అంగీకరించినట్లు తెలిపారు.

NSD

**BRICS**

భారతదేశ అధ్యక్షతన బ్రిక్స్ కూటమి - దేశాల జాతీయ గణాంక సంస్థల (NSO) అధిపతుల సమావేశం ఈరోజు, రేపు లక్నోలో జరుగుతుంది. ఈ ఏడాది భారతదేశ బ్రిక్స్ అధ్యక్షత న "స్థితిస్థాపకత, ఆవిష్కరణ, సహకారం, సుస్థిరత కోసం నిర్మాణం" అనే సమగ్ర ఇతివృత్తం ఆధారంగా ఈ సమావేశం జరుగుతోం ది. ప్రధాన బ్రిక్స్ గణాంక ఉత్పత్తులను బలోపేతం చేయడం, జాతీయ గణాంక వ్యవస్థలలో ఆవిష్కరణలు, సంస్కరణలు తీసుకురావడం, అలాగే డేటా వ్యాప్తి, అందుబాటును పెంచడం వంటి అంశాలపై ఈ సమావేశం ప్రధానంగా దృష్టి సారించనుంది.

NSD

**PM CWG CONTINGENT**

గ్లాస్గో కామన్వెల్త్ గేమ్స్ లో భారత క్రీడాకారుల బృందం అత్యుత్తమ ప్రదర్శన కనబరచడంపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ అభినందనలు తెలిపారు. సోషల్ మీడియా వేదికగా స్పందించిన ప్రధాని, భారత క్రీడాకారుల ప్రతిభ పట్ల గర్వంగా ఉందన్నారు. ఈ క్రీడల్లో భారతదేశం 13 స్వర్ణాలతో సహా మొత్తం 39 పతకాలు సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. అద్భుతమైన విజయాలు సాధించిన పతక విజేతలందరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

NSD

**MANDAVIYA COMMONWEALTH GAMES**

గ్లాస్గో కామన్వెల్త్ గేమ్స్ లో భారత క్రీడాకారుల బృందం 4వ స్థానంలో నిలవడంపై యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా ప్రశంసించారు. సోషల్ మీడియా

వేదికగా స్పందించిన ఆయన, 2030లో జరగబోయే శతాబ్ది కామన్వెల్త్ గేమ్స్ కు ఆతిథ్యం ఇవ్వడానికి భారతదేశం సిద్ధమవుతున్న తరుణంలో, కామన్వెల్త్ గేమ్స్ చరిత్రలోనే అత్యంత అద్భుతమైన క్రీడలను నిర్వహించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మాండవియా స్పష్టం చేశారు.

NSD

**IMD**

అరుణాచల్ ప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్, సిక్కిం రాష్ట్రాలలో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంటూ భారత వాతావరణ శాఖ 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేసింది. అలాగే రేపటి వరకు ఢిల్లీ, హర్యానా, చండీగఢ్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, అండమాన్ నికోబార్ దీవులు, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, జమ్మూ కాశ్మీర్, లడఖ్, జార్ఖండ్‌లలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. కోస్తాంధ్ర, కేరళ, మాహె, లక్షద్వీప్, ఉత్తర కర్ణాటక , తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్, అండమాన్ నికోబార్ దీవులలో రేపటి వరకు ఈదురు గాలులు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆ శాఖ పేర్కొంది.

**NSD**

**REV.COUNTING-BY-ELECTIONS**

బీహార్, గుజరాత్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాలకు జరిగిన ఉప ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. బీహార్‌లోని బాంకీపూర్, గుజరాత్‌లోని మంజల్‌పూర్, మధ్యప్రదేశ్‌లోని దతియా నియోజకవర్గాలకు గత నెల 30వ తేదీన పోలింగ్ జరిగింది. బాంకీపూర్ స్థానానికి సంబంధించి జరిగిన మొదటి రౌండ్ ఓట్ల లెక్కింపులో జన్ సూరజ్ పార్టీ అభ్యర్థి ప్రశాంత్ కిషోర్ 800కు పైగా ఓట్ల ఆధిక్యంలో కొనసాగుతున్నారు.

NSD

**GAURAV::DIVYA DPP 03.08.2026**

**LS - RS - ADJOURN**

The Rajya Sabha has been adjourned till 2:00 PM amid opposition ruckus over several issues, including alleged police action during students' protest over NEET issue. When the Upper House assembled at 11:00 AM, the Ministers laid papers on the table of the House. Chairman C P Radhakrishnan congratulated Team India for its outstanding performance at the Commonwealth Games held at Glasgow. He said, India secured an impressive fourth position in the Commonwealth Games medal tally, winning 39 medals. Mr Radhakrishnan said that the Indian para-athletes scripted history by registering their best-ever performance at the Commonwealth Para Games with seven medals, including three gold, two silver, and two bronze medals. He said that the remarkable achievement has brought immense pride and honour to the nation and bears testimony to the growing excellence of Indian sports persons.

**(Byte - C P Radhakrishnan)**

The Chairman said that the medal winners will serve as an inspiration not only to the budding sports talent in the country, but also to every young Indian to pursue excellence through hard work, discipline, determination, and perseverance. Mr Radhakrishnan then took up Zero Hour in the Upper House. Opposition members started sloganeering over their issues. Amid uproar, several members raised issues of urgent importance. As the ruckus continued, the Chairman adjourned the House till 2:00 PM.

The Lok Sabha has been adjourned till 12 noon following opposition uproar over several issues, including alleged police action during students' protest over NEET issue. When the Lok Sabha began its proceedings at 11 AM, Speaker Om Birla congratulated athletes for their outstanding performance at the 23rd Commonwealth Games at Glasgow. He said, overall, Indian athletes delivered an outstanding performance, winning a total of 39 medals, including 13 gold, 17 silver, and 9 bronze, securing the fourth position in the medal tally. Mr Birla said that India's women athletes showcased exceptional talent and capability, winning eight gold medals and a total of 16 medals. He said, this remarkable performance is will inspire millions of youth and athletes across the country.

**(Byte - Om Birla)**

The Speaker said that the next edition of the Commonwealth Games will be held in Ahmedabad, Gujarat in 2030. Mr Birla said, following the closing ceremony held yesterday, the Commonwealth Games baton was officially handed over to India.

After that, Mr Birla tried to take up the Question Hour, but the opposition members raised the issue of alleged police action during students' protest. Mr Birla expressed concern over the deliberate disruptions by some opposition members. He urged all Members to return to their respective seats and allow the proceedings to continue. As the uproar continued, the Speaker adjourned the House till 12 noon.

**<><>DIPENDRA/ANUPAM/1143 HRS**

**MK::AARTI MP-I 03.08.2026**
**REV.PRESIDENT ODISHA VISIT**

President Droupadi Murmu will arrive in Odisha today on a three-day visit. During her stay, she will inaugurate Jagadguru Kripalu University in Cuttack and participate in a series of official, educational and cultural programmes in Bhubaneswar, Cuttack and Ganjam districts. We have a report from our correspondent:

**V/C- PRAKASH DASH**

***President Droupadi Murmu will arrive in Bhubaneswar this afternoon on a three-day visit to her home state of Odisha. Later in the evening, she will inaugurate Jagadguru Kripalu University at Banara near Cuttack. Tomorrow, the President will travel by a special train from Bhubaneswar to Berhampur and later proceed by road to Taptapani in Ganjam district, where she is scheduled to offer prayers at Maa Kandhuni Devi Temple and the Shiva Temple. She will halt for the night at the Army Air Defence College at Golabandha. Elaborate security arrangements have been made with around 40 platoons of police deployed in Bhubaneswar and Cuttack. No-fly zones have been declared over Berhampur Railway Station, the President's travel route, Taptapani temple complex, the Army Air Defence College and other designated venues to ensure foolproof security during the Presidential visit. Prakash Dash for Akashvani News, Bhubaneswar.***

**Prakash Dash, Bhubaneswar, mail, 0659 hrs**

**GAURAV DP-I 03.08.2026**
**PM CWG CONTINGENT**

Prime Minister Narendra Modi has congratulated the Indian contingent on its impressive performance at the Glasgow Commonwealth Games. In a social media post, Mr Modi expressed pride in the contingent's performance and expressed happiness that India has won 39 medals, including 13 gold medals. He congratulated all the medal winners on their remarkable achievements. The Prime Minister said that throughout the Games, India's talented athletes displayed exceptional skill, determination and dedication. He noted that their hard work will continue to inspire the country's youth. Mr Modi also extended his best wishes to the entire Indian contingent for their future endeavours and expressed confidence that they will continue to give their best and bring greater glory to the nation.

**<><>ANKIT/ 0954 HRS**

**GAURAV DP-I 03.08.2026**

**MANDAVIYA COMMONWEALTH GAMES**

Youth Affairs and Sports Minister Dr Mansukh Mandaviya has commended the Indian contingent on finishing at the 4th place at the Glasgow Commonwealth Games. In a social media post, Mr Mandaviya underlined that despite the games being conducted without several disciplines where India excels, the contingent improved from 30 medals in the comparable disciplines at the previous Commonwealth Games to 39 medals this year. He added that under the leadership of Prime Minister Narendra Modi, the growing depth and strength of Indian sport is clearly visible. He expressed pride for every athlete, coach and support staff who gave their all for the Tricolour. Mr Mandaviya underlined that as India prepares to host the Centenary Commonwealth Games 2030, the government is committed to delivering one of the greatest editions in the history of the Games.

**<><>BHANU/0955 HRS**

**PARLIAMENT TODAY:**

Lok Sabha is scheduled to take up the Supreme Court (Number of Judges) Amendment Bill, 2026 today. Union Minister of Law and Justice Arjun Ram Meghwal is likely to move the bill further to amend the Supreme Court (Number of Judges) Act, 1956 for increasing the number of Judges of the Apex Court from the present 33 to 37 (excluding the Chief Justice of India).

Meanwhile, the Rajya Sabha is scheduled to take up The Micro, Small and Medium Enterprises Development (Amendment) Bill, 2026 today. Union Minister of Micro, Small and Medium Enterprises, Jitan Ram Manjhi is likely to move that the Bill which seeks to further amend the Micro, Small and Medium Enterprises Development Act, 2006, be taken into consideration and passing.

**<><><>**

**BRICS**

The meeting of Heads of National Statistical Offices (NSO) of BRICS Countries will be held under the Chairship of India from today to tomorrow in Lucknow. India's BRICS Chairship is guided by the overarching theme "Building for Resilience, Innovation, Cooperation and Sustainability (BRICS)." The meeting aims on Strengthening Core BRICS Statistical Products, Innovation and Reform in National Statistical Systems, Data Dissemination and Accessibility.

**<><><>**

**BY-ELECTIONS**

Counting of votes is underway for the by-elections to three Assembly constituencies in Bihar, Gujarat and Madhya Pradesh. Polling for the Bankipur constituency in Bihar, Manjalpur in Gujarat and Datia in Madhya Pradesh was held on the 30th of last month. In first round of counting for Bankipur seat, Jan Swaraj Party's candidate prashant kishor is leading by 800+ votes.